కాంగ్రెస్ ఓపికను బలహీనతగా భావించొద్దు

కేటీఆర్‌పై మైనంపల్లి హనుమంతరావు విమర్శలు

బీఆర్ఎస్ పాలనలో హామీలు అమలు కాలేదని ఆరోపణ

హైదరాబాద్, జూన్ 20 (తెలుగుప్రభ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంకా తమ పార్టీ పాలనే కొనసాగుతోందన్న భావనలో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఓపికను బలహీనతగా భావించొద్దని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హెచ్చరించారు. శనివారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ క్యాడర్ ఇప్పటివరకు సంయమనంతో వ్యవహరిస్తోందని, అయితే పరిస్థితులు మారితే కేటీఆర్ ప్రజల్లో తిరగడం కూడా కష్టమవుతుందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో దళిత బంధు, మైనారిటీ బంధు, క్రిస్టియన్ బంధు వంటి పథకాలు ప్రకటించినప్పటికీ, వాటిని కొద్దిమందికే పరిమితం చేశారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోందని మైనంపల్లి పేర్కొన్నారు. కేటీఆర్ తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేసుకోవాలని, తెలంగాణ ఉద్యమకారుల రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసిన ఉదాహరణలు ఉన్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉండేదో, ప్రస్తుతం ఎలా ఉందో ప్రజలు గమనించాలని అన్నారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా రాజకీయ ప్రయోజనాలకు వినియోగించారని, ఫోన్ ట్యాపింగ్‌ల ద్వారా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ రాజకీయాలు నడిపారని ఆరోపించారు. పదేళ్ల క్రితం బీఆర్ఎస్ నాయకుల ఆస్తులు ఎంత ఉండేవో, ప్రస్తుతం ఎంత పెరిగాయో ప్రజలకు తెలుసని మైనంపల్లి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలను గుర్తించి తీర్పు ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించి ముందుకు సాగుతోందని తెలిపారు.

ప్రాజెక్టులను అడ్డుకున్నది కాంగ్రెస్ నాయకులే

ఉద్దండాపూర్‌కు మా హయాంలో రూ.5 వేల కోట్లు ఖర్చు

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



జడ్చర్ల, జూన్ 20 (తెలుగుప్రభ) : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టుల పనులను నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులే కేసులు వేసి అడ్డుకున్నారని మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత చేపట్టిన తొలి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టు పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు భూ సేకరణ విషయంలో కాంగ్రెస్ నాయకులు కోర్టులను ఆశ్రయించి పనులకు ఆటంకం కలిగించారని విమర్శించారు. అదే నాయకులు ఇప్పుడు ప్రాజెక్టులు పూర్తి చేయలేదంటూ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్దండాపూర్ ప్రాజెక్టు పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టామని, రైతులకు ఎక్కువ ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో పనుల రూపకల్పన చేశామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టు కోసం దాదాపు రూ.5 వేల కోట్లు ఖర్చు చేశామని, రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో కేవలం రూ.500 కోట్లు మాత్రమే విడుదల చేశారని ఆరోపించారు. భూ సేకరణ పరిహారాన్ని ఎకరాకు రూ.11 లక్షల నుంచి రూ.16.30 లక్షలకు పెంచామని చెప్పారు. ఎన్నికల సమయంలో రూ.25 లక్షల ప్యాకేజీ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని విమర్శించారు. ఆర్అండ్ఆర్ సెంటర్ కోసం ప్రజలను ఒప్పించి సుమారు 300 ఎకరాల భూమిని సేకరించామని, నిర్వాసితుల సంక్షేమమే తమ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఉద్దండాపూర్ విషయంలో రెండున్నర సంవత్సరాలుగా రాజకీయాలు చేయలేదని, నిర్వాసితులు బాగుపడటమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతుబంధు చెల్లింపులు కూడా సక్రమంగా జరగలేదని, రైతు భరోసా పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తగ్గించిందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, రవాణా సౌకర్యాల కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పంటల కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేదని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని లక్ష్మారెడ్డి మండిపడ్డారు.

అక్రమాల భయంతోనే లాఠీచార్జి

సింగరేణి మైన్స్ పరిశీలనకు వెళ్తే అడ్డుకుంటారా

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్, జూన్ 20 (తెలుగుప్రభ): సింగరేణి కాలరీస్ మైన్స్ క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం తీవ్ర విచారకరమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వందలాది మంది పోలీసులను మోహరించి లారీలను అడ్డంగా పెట్టి తమ కార్యకర్తలు, స్థానికులు, కార్మికులపై లాఠీచార్జి చేయడం అప్రజాస్వామికం అన్నారు. సింగరేణి పర్యటనకు మూడు రోజుల ముందే ఎమ్మెల్సీ అంజిరెడ్డి ద్వారా అనుమతి కోరుతూ లేఖ ఇచ్చామని, తొలుత రావాలని చెప్పి అనంతరం అనుమతి లేదని చెప్పడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు. సింగరేణిలో జరుగుతున్న వాస్తవాలు బయటపడతాయనే భయంతోనే తమ పర్యటనను అడ్డుకున్నారని ఆరోపించారు. తప్పులు చేయకపోతే ప్రభుత్వం ఎందుకు భయపడుతోందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా ఉన్నప్పుడు భట్టి విక్రమార్క సింగరేణిలో అవకతవకలపై విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.23,486 కోట్ల విలువైన 36 ఓబీఆర్ కాంట్రాక్టులు కేటాయించారని, ఇతర బొగ్గు గనులతో పోలిస్తే అధిక ధరలకు టెండర్లు ఇచ్చి గుత్తేదారులకు లబ్ది చేకూర్చారని ఆరోపించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో రూ.వెయ్యి కోట్ల దుర్వినియోగం జరిగిందని తాము ఆధారాలతో సహా వెల్లడించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేద న్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి గతంలో చేసిన ఆరోపణల ప్రకారం తాడిచర్ల బొగ్గు గనిలో రూ.20 వేల కోట్ల కుంభకోణం జరిగిందని, దీనిపై విచారణ జరిపించే ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా అని మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉన్న అవగాహన కారణంగానే ఈ అంశాలను కప్పిపుచ్చుతున్నారని ఆరోపించారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' పేరుతో తమకు అనుకూలమైన వారికి మాత్రమే కాంట్రాక్టులు కట్టబెట్టే విధానాన్ని సింగరేణిలో అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కోల్ ఇండియాలో ఎక్కడా లేని ఈ నిబంధనను ఇక్కడ మాత్రమే ఎందుకు అమలు చేస్తున్నారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. సోలార్ ప్రాజెక్టుల కేటాయింపుల్లో భారీ అవినీతి జరిగిందని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రం చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలు నిలిచిపోవడంతో సింగరేణి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు.

ఇది రాబందు ప్రభుత్వం.. కరోనా కంటే డేంజర్!

పంటలు కొనకపోతే కాంగ్రెస్ నాయకుల కాళ్లు కాదు.. కాలర్ పట్టుకోండి

మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్‌ను ఏమనాలి?

కేంద్రం కోటా ప్రకారమే కొంటామని చెప్పిన సీఎం నిర్ణయం రైతులకు శాపం

నేరడిగొండ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

పొన్న గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబానికి పరామర్శ

ఆదిలాబాద్ ప్రతినిధి, జూన్ 20 (తెలుగుప్రభ): రైతులు పండించిన పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పదిహేను రోజుల్లోనే మాట మార్చి, కేంద్రం నిర్ణయించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని చెబుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇది రాబందుల ప్రభుత్వమని, కరోనా కంటే ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. రైతుల పంటలు కొనుగోలు చేయకపోతే కాంగ్రెస్ నాయకుల కాళ్లు పట్టుకోవద్దని, కాలర్ పట్టుకుని నిలదీయాలని రైతులకు పిలుపునిచ్చారు. శనివారం సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన ఆత్మహత్య చేసుకున్న రైతు పాండురంగ్ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్, పార్టీ తరఫున రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం నేరడిగొండలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో రైతును రాజును చేశామని అన్నారు. పదేళ్లలో రైతుల ఖాతాల్లో రూ. లక్ష కోట్లకు పైగా జమ చేశామని, సాగు విస్తీర్ణం కోటి ఎకరాలు పెరిగిందని తెలిపారు. తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదగడానికి బీఆర్ఎస్ పాలనే కారణమని పేర్కొన్నారు.

30 నెలలు గడిచినా నెరవేరని హామీలు

ఎన్నికల సమయంలో అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు సన్న వడ్లలోని కొన్ని రకాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 30 నెలలు గడిచినా హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. మూడుసార్లు రైతుబంధు నిధులను నిలిపివేసిన ముఖ్యమంత్రిని ఏమనాలని ప్రశ్నించారు. కేంద్రం ఎంత కొనుగోలు చేస్తే తాము కూడా అంతే కొనుగోలు చేస్తామని చెప్పడం రైతులకు శాపంగా మారుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా కేటీఆర్ స్పందించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ప్రక్రియను పార్టీ కార్యకర్తలు దగ్గరుండి పరిశీలించాలని, ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, ప్రశాంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సంజయ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాలు మరింత బలోపేతం కావాలి

త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్

రాజకీయాలు, ప్రజా సమస్యలపై సీపీఐ నాయకులతో చర్చ



హైదరాబాద్, జూన్ 20 (తెలుగుప్రభ) : లౌకిక, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో సీపీఐతోపాటు వామపక్ష శక్తుల పాత్రను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని త్రిపుర మాజీ సీఎం, సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మాణిక్ సర్కార్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, బండారు రవికుమార్, నాయకుడు డీజీ నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.అరుణజ్యోతి, బి.సాంబశివ ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర నాయకులతో మాణిక్ సర్కార్ సమావేశమై.. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై మాణిక్ సర్కార్ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలు, సామాజిక పరిస్థితులు, ప్రజా సమస్యలపై రాష్ట్ర నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో ఆప్యాయంగా ముచ్చటించి.. కుటుంబ సభ్యులు, పిల్లల విద్య, ఆరోగ్య పరిస్థితుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహబూబ్‌నగర్‌లో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో పాల్గొనేందుకు వెళ్లారు.

జీవించే హక్కును కాలరాస్తున్న బీజేపీ సర్కార్

సర్ పేరుతో తెలంగాణలో 80 లక్షల ఓట్ల గల్లంతుకు కుట్ర

ఓట్ల తొలగింపుకు వ్యతిరేకంగా ఈనెల 23న భారీ ప్రదర్శన

అర్బన్ నక్సల్స్ పేరిట కేంద్ర ప్రభుత్వ వేధింపులు సిగ్గుచేటు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు

గజ్వేల్, జూన్ 20 (తెలుగుప్రభ) : ప్రజల జీవించే హక్కును కాలరాస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ రాజీలేని పోరాటం చేస్తోందని, అసెంబ్లీలోనూ పాలక పక్షాన్ని నిరంతరం నిలదీస్తోందని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా సీపీఐ శిక్షణా తరగతుల్లో భాగంగా శనివారం గజ్వేల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. సర్ (ఎస్ఐఆర్) పేరుతో తెలంగాణలో 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 23న హైదరాబాద్‌లో భారీ ప్రదర్శన, 24న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. ప్రజా చైతన్యంతో ప్రధాని మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని పేర్కొన్నారు. అర్బన్ నక్సల్స్ పేరుతో హరగోపాల్ వంటి మేధావులను వేధించడం సిగ్గుచేటని, కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ సంక్షోభంలో చిక్కుకుపోయిందని, సీపీఐ కృషితో సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైందని అన్నారు. ఆర్టీసీ విలీనం, పీఆర్సీ, కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

ఒకేసారి ఇండ్లు కేటాయించాలి

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, 58, 59 జీఓల కింద క్రమబద్ధీకరించిన పేదలకు అనుమతి పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ పంట రుణమాఫీ, బోనస్ అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. సింగరేణిలో అక్రమాలకు అవకాశం లేదని, అయితే షేర్లు, రుణాల కోసం లేని బొగ్గును ఉన్నట్లుగా చూపించిన అంశంపై స్పష్టత రావాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ప్రకాశ్‌రావు, మంద పవన్, దయానంద్ రెడ్డి, రాజేశం, శివలింగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు లెఫ్ట్ పార్టీల నిరసన ప్రదర్శన

హైదరాబాద్, జూన్ 20 (తెలుగుప్రభ): హైదరాబాద్‌లోని అమెరికన్ కాన్సులేట్ సమీప ప్రధాన రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని లెఫ్ట్ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 22న (సోమవారం) బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. అమెరికా సామ్రాజ్యవాద విధానాలు ప్రపంచ దేశాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నాయి. ట్రంప్ పాలనలో భారత్‌పై విధించిన ఆంక్షలు దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగించాయని విమర్శించాయి. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దేశ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించాయి. నిరసన ర్యాలీలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లెఫ్ట్ పార్టీలు పిలుపునిచ్చాయి.

YES BANK **YES బ్యాంక్ లిమిటెడ్**

శాఖా కార్యాలయం : నెం.1-8-387, హుడా లేన్, అగ్రవన్షి ప్లాజా, 2వ అంతస్తు, ఆఫీస్ యస్.పి.రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ

[రూల్ - 8 (1)] స్వాధీనత ప్రకటన

ఋణఖాతా సంఖ్య : HLN000601028146

ఇందుమూలముగా **YES బ్యాంక్ లిమిటెడ్** (అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ ("చట్టం") 2002, క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) 2002, రూల్సులోని చదువుకోవలసిన రూలు 3, చట్టంలోని అధికరణ 13(12) కింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటు **శ్రీ గింజుపల్లి నరేష్ (ఋణగ్రహీత)** మరియు **శ్రీమతి గింజుపల్లి రమ్య (సహ-ఋణగ్రహీత)** వారిని డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయి **తేది.16-ఫిబ్రవరి- 2026 నాటికి రూ.75,24,490.78 పై./- (అక్షరాల డెబ్బై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల తొంభై రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీ, ఖర్చులు, చార్జీలు, మొదలగు వాటిపై మరింత వడ్డీతో కలిపి చెల్లించవలసిన ఇతర సొమ్ములు అన్నింటితో కలుపుకుని చెల్లించమని కోరుతూ **తేది.17, ఫిబ్రవరి, 2026**న డిమాండ్ నోటీసును జారిచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు 2002 రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని **తేది.17-06-2026**న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత / సెక్యూరిటీ ఏర్పాటుదారులు మరియు సాధారణ ప్రజానీకాన్ని కోరునది ఏమనగా దిగువ పేర్కొనిన ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఇందుమూలముగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో ఏమైనా లావాదేవీలు జరిపినట్లయితే **తేది.16-ఫిబ్రవరి-2026 నాటికి రూ.75,24,490.78 పై./- (అక్షరాల డెబ్బై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల తొంభై రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీ, ఖర్చులు, చార్జీలు, మొదలగు వాటిపై మరింత వడ్డీతో కలిపి చెల్లించవలసిన ఇతర సొమ్ములు అన్నింటితో కలుపుకుని దిగువ తెలిపిన సొమ్ము కోసం నిబంధనలకు లోబడి **YES బ్యాంక్ లిమిటెడ్** వసూలు చేయును.

దయచేసి గమనించండి ఏమనగా ముందు చెప్పబడిన చట్టంలోని అధికరణ 13(8) కింద అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందుగా ఏ సమయంలోనైనా, మాకు అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకుని మా బకాయిలు చెల్లించిన సందర్భంలో సెక్యూర్డ్ ఆస్తి మాచే అమ్మబడదు లేదా బదిలీ చేయబడదు మరియు ఆ సెక్యూర్డ్ ఆస్తి యొక్క అమ్మకం లేదా బదిలీ కోసం మాచే ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు.

స్థిరాస్తి వివరములు:

తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కూకట్‌పల్లి సర్కిల్, కూకట్‌పల్లి మండలం, హైదర్‌నగర్ గ్రామంలోని సర్వే నంబర్ 156/2 (పార్ట్) మరియు 157 (పార్ట్) లో గల "శిల్పా ఎవెన్యూ కాలనీ" (హుడా పర్మిషన్ నెం.7108/ ఎమ్‌పి2/హుడా/98) లోని ప్లాట్ నంబర్లు 27 (పార్ట్), 28, 29, మరియు 30 లలో మొత్తం 873.31 చదరపు గజాల (730.17 చదరపు మీటర్లకు సమానం) విస్తీర్ణం గల భూమిలో నిర్మించిన "బృందావన్ హోమ్స్" అపార్ట్‌మెంట్‌లోని మూడవ అంతస్తులో ఉన్న 58 చదరపు గజాల అవిభాజ్య వాటాతో, 1560 చదరపు అడుగులు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నంబర్ 3సి (3 బిహెచ్‌కె-పడమర ఫేసింగ్). **ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర:** డక్ట్ / లిఫ్ట్ / కారిడార్. **అపార్ట్‌మెంట్ హద్దులు: ఉత్తరం :** పొరుగు వారి భూమి, **దక్షిణం :** 40'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు :** ప్లాటు నెం.31, **పడమర :** ప్లాటు నెం.27 భాగం.

తేది : 17-06-2026, ప్రదేశం : హైదరాబాద్ సం/-అధీకృత అధికారి

CAPITALINDIA Rediscover Business **నమోదిత కార్యాలయం: 701, 7వ అంతస్తు, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, డిస్ట్రిక్ట్ సెంటర్, రాజేంద్ర ప్లేస్, పటేల్‌నగర్, న్యూ ఢిల్లీ-110008.**

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదవబడుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి(లు) ల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా పైన తెల్పిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / కుదువ పెట్టగా క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకుని ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల నుండి క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెందిన బకాయి మొత్తం మరియు రుణం తీరే వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములతో ఈ క్రింది తెల్పిన బకాయిలను వసూలు చేసుకొనుటకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉంది", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును. రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము (ఇఎండి) మరియు ధరావత్తు డిపాజిట్ ఆఖరు తేదీ మొ॥గు వివరములు ఈ క్రింది తెలియజేయడమైనది.

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ రుణ ఖాతా	డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, బయానా & ఇఎండి దాఖలుకు చివరి తేది	ఇ-వేలం తేది & సమయం
శ్రీకాంత్ శర్మ ప్రొప్రయిటర్ మెస్సర్స్ ఇషిత జెమ్స్ & జ్యూయలర్స్ & హేమలత శర్మ రుణ ఖాతా నెం. NLNLAPHDB0033044	డిమాండ్ ప్రకటన తేది 20.11.2024 మరియు తేది 19/11/2024 నాటికి రూ. 38,72,126/- (ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల ఒక వంద ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ అదనం	తెలంగాణ-500012, హైదరాబాద్, బేగం బజార్, షాహినయత్‌గంజ్ వద్ద మునిసిపల్ నెం. 14-2-189తో గల ఆవరణంలోని "పరమేశ్వరి" అను పేరు గల కాంప్లెక్స్‌లో ఫ్లాట్ నెం. 401 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: టైటిల్ డీడ్ ప్రకారం, దక్షిణం: టైటిల్ డీడ్ ప్రకారం, తూర్పు: టైటిల్ డీడ్ ప్రకారం, పడమర: టైటిల్ డీడ్ ప్రకారం.	రిజర్వు ధర: రూ. 48,00,000/- (నలభై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే) ఇఎండి మొత్తం రూ.4,80,000/- (నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) పెంపు విలువ రూ.48,000/- (నలభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) ఇఎండి డిపాజిట్ చేయుటకు చివరి తేది: 09/07/2026	తేది: 13/07/2026 సమయం: ఉ. 11.00 గం.ల నుండి మ. 02.00 గం.ల వరకు (ప్రతి 5 నిమిషాలకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)

సదరు ఇ-వేలం మెస్సర్స్ 4క్లోజర్ https://bankauctions.in ద్వారా ఆన్‌లైన్‌పై నిర్వహించబడును. అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనల కొరకు మెస్సర్స్ 4క్లోజర్ (హెల్ప్ లైన్ నెం.లు ల్యాండ్ లైన్ - 040-23736405; 8142000061/2, info@bankauctions.in, శ్రీ నితేష్ పవార్, 8142000725, Nitesh@bankauctions.in, శ్రీ శైలేంద్ర కుమార్, 8142000030, shailendra@bankauctions.in, కు సంప్రదించవచ్చును లేదా https://bankauctions.in లోని లింకును రిఫర్ చేయగలరు. తదుపరి వివరముల కొరకు క్యాపిటల్ ఇండియన్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క శ్రీ సందీప్ కుమార్, సీనియర్ మేనేజర్, మొబైల్ నెం.7053016294, ఇమెయిల్ ఐడి: Sandeepk.kumar@capitalindia.com, మనోజ్ కుమార్ వికె, ఏరియా క్రెడిట్ మేనేజర్ - కలెక్షన్ మొబైల్ నెం. 7396621948, ఇమెయిల్ ఐడి: manojkumar.vk @capitalindia.com, మరియు నర్సింగ్ రావు. అసిస్టెంట్ కలెక్షన్ మేనేజర్ - కలెక్షన్ మొబైల్ నెం. 9966178576, ఇమెయిల్ ఐడి: narsing.rao@capitalindia.com ను సంప్రదించవచ్చును.

తేది: 20.06.2026 ప్రదేశం: హైదరాబాద్ (తెలంగాణ) సం/- అధీకృత అధికారి, క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ A Government of India Undertaking सिंडिकेट Syndicate **ఎస్ఎఎం బ్రాంచ్**

టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్డు, సికింద్రాబాద్-500003. మొబైల్ నెం. 9014706002, ఇ-మెయిల్: cb7619@canarabank.com

Ref: 7619/SAM/BHADRA/SN/2026-2027/01 **అమ్మకపు ప్రకటన** తేది: 20.06.2026

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) & 9లోని నిబంధనలతో చదవబడు స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టగా వాటిని స్పెషలైజ్డ్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకంగా / భౌతికంగా స్వాధీనం చేసుకొని అనంతరం కెనరా బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్ వారికి బదిలీ చేసి రుణగ్రహీతలైన (1) మెస్సర్స్ భద్ర న్యాచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్టర్డ్ ఆఫీస్ : సర్వే నెం.303/ఎ, పెద కాపర్తి, చిట్యాల(మం), నల్లగొండ జిల్లా, తెలంగాణ - 508 114. 2) మెస్సర్స్ భద్ర న్యాచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇం.నెం. 2-2-374/32/ఎ, ఫ్లాట్ నెం. 32, గ్రౌండ్‌ఫ్లోర్, శ్రీ సాయి నగర్, రోడ్డు నెం.8, నాగోల్, హైదరాబాద్- 500068. **3) శ్రీ చావ సహదేవరావు** తండ్రి శ్రీ చావ నారాయణ, ఇం.నెం.-ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్ సాయి బాబా దేవాలయం వెనుక వైపు, హుజుర్‌నగర్, సూర్యాపేట జిల్లా - 508204. **4) శ్రీమతి ఎం. సరిత** భర్త లేట్ ఎం. రాంగోపాల్‌రావు, ఇం.నెం. 1-3-68, ఫ్లాట్ నెం. 203, హేమ భాస్కర రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.6, హబ్సీగూడ, హైదరాబాద్-500007. **5) శ్రీ సిహెచ్.పి.ఎ.ఎస్. చౌదరి** తండ్రి శ్రీ సిహెచ్.సహదేవరావు, ఇం.నెం.-ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్ సాయి బాబా దేవాలయం వెనుక వైపు, హుజుర్‌నగర్, సూర్యాపేట జిల్లా - 508204. **6) శ్రీ మడతనపల్లి నరసింహారావు** తండ్రి శ్రీ ఎం. వీరయ్య, చైతన్య స్కూల్ స్ట్రీట్, బస్ స్టాండ్ దగ్గర, హుజూర్‌నగర్, సూర్యాపేట జిల్లా - 508204. **7) శ్రీ సిహెచ్. శ్రీహరి** తండ్రి లేట్ సుబ్బారావు, ఇం.నెం. 18-158/1, దీక్షిత్‌నగర్, హుజూర్‌నగర్ మండలం, సూర్యాపేట జిల్లా-508204. **8) శ్రీమతి అరబండి సీతమ్మ** భర్త శ్రీ వెంకట్ రామయ్య, ఇం.నెం.-ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్ సాయి బాబా దేవాలయం వెనుక వైపు, హుజురనగర్, సూర్యాపేట జిల్లా - 508204. **9) శ్రీ అరబండి కృష్ణారావు** తండ్రి వెంకట్ రామయ్య, ఇం.నెం.-ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్ సాయి బాబా దేవాలయం వెనుక వైపు, హుజూర్‌నగర్, సూర్యాపేట జిల్లా - 508204. **10) శ్రీమతి సిహెచ్. కిరణ్మయి** భర్త శ్రీ సిహెచ్. సహదేవరావు, ఇం.నెం.-ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్ సాయి బాబా దేవాలయం వెనుక వైపు, హుజూర్‌నగర్, సూర్యాపేట జిల్లా - 508204 వారి నుండి కెనరా బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం **రూ. 18,67,63,289/-** (పద్దెనిమిది కోట్ల అరవై ఏడు లక్షల అరవై మూడు వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ప్లస్ తేది 01.06.2026 నుండి లెక్కించని వడ్డీ ఇతర బ్యాంక్ ఛార్జీలతో వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో", "ఏదైతే ఎలా ఉందో" మరియు "అది అలానే" ప్రాదిపదికపై 15-07-2026న విక్రయించబడును.**

వేలము తేది & సమయము: 15-07-2026న ఉ. 11.30 గం॥ నుండి మ. 12.30 గం॥ల వరకు

బయానా యొక్క డిపాజిట్‌కు తేది: 14-07-2026న సా. 5.00 గం॥లకు లేదా ఆలోగా (portal https://baanknet.com/)

స్థిరాస్తుల పూర్తి వివరణ మరియు వివరములు

ఆస్తి నెం. 1: నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, గాంధీ టెంపుల్ సమీపాన, పెదకాపర్తి గ్రామంలో సర్వే నెం. 303/ఎ లో స్థాపించిన ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ చిప్స్ ఉత్పత్తికి సంబంధించిన ప్లాంట్ & మెషినరీ యావదాస్తి మెస్సర్స్ భద్ర న్యాచురల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున తనఖా.

రిజర్వు ధర : రూ. 1,47,00,000/- **ధరావత్తు: రూ. 14,70,000/-**

ఆస్తి నెం. 2: సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ (టి) వద్ద సర్వే నెం. 445/ఎ2 లో ఎ. 00-21 గుంటలు (2541.00 చ.గ.లు) విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి యావదాస్తి చావ ప్రసన్నాంజనేయ చౌదరి తండ్రి సహదేవరావు, డైరెక్టర్ పేరున కలిగి ఉంది. **ఎస్ఆర్ఓ హుజూర్‌నగర్ వద్ద నమోదు అయిన డాక్యుమెంట్ నెం. 3480/2015 మరియు రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4458/2015,** ద్వారా కవర్ చేయబడినది. **సరిహద్దులు: ఉత్తరం: మన్నెకుసురు వీరాజు భూమి, దక్షిణం: పెన్న కోటయ్య భూమి, తూర్పు: హుజూర్‌నగర్ నుండి కోదాడ ఆర్ & బి, పడమర: మోదల పిచ్చయ్య భూమి.**

రిజర్వు ధర : రూ. 2,17,00,000/- **ధరావత్తు: రూ. 21,70,000/-**

ఆస్తి నెం. 3: సూర్యాపేట జిల్లా, మెళ్లచెరువు (పాత) / చింతలపాలెం (కొత్త) (మం), వాజినేపల్లి (పాత)/ పులిచింతల కాలనీ (కొత్త) (గ్రామం)లో సర్వే నెం. 52/యి1 లో ఎ. 05-01 గుంటల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి యావదాస్తి చావ ప్రసన్నాంజనేయ చౌదరి తండ్రి సహదేవరావు, డైరెక్టర్ పేరున కలిగి ఉంది. **ఎస్ఆర్ఓ హుజూర్‌నగర్ వద్ద నమోదు అయిన డాక్యుమెంట్ నెం. 1290/2021** ద్వారా కవర్ చేయబడినది. **సరిహద్దులు: ఉత్తరం: ఆర్ & బి రోడ్డు, దక్షిణం: మెస్సర్స్ వసంత భావన ప్రైవేట్ లిమిటెడ్ & ఎస్.రామచంద్ర మూర్తి & ఇతరుల భూమి, తూర్పు: శ్రీరాం రామచంద్ర మూర్తి, శ్రీ రాం ఆంజనేయులు మరియు శ్రీరామ్ గోపీల భూమి, పడమర: మందాడి హనుమంతరావు & ఇతరుల భూమి.**

రిజర్వు ధర : రూ. 1,13,00,000/- **ధరావత్తు: రూ. 11,30,000/-**

ఆస్తి నెం. 4: సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ (టి) వద్ద సర్వే నెం. 190/ఎ లో 185.50 చ.గ.ల విస్తీర్ణంలో నెం. 18-158/1 లో గల యావదాస్తి. శ్రీమతి అరబండి సీతమ్మ (డైరెక్టర్ శ్రీమతి చావ కిరణ్మయి తల్లి), శ్రీ అరబండి కృష్ణారావు (డైరెక్టర్ శ్రీమతి చావ కిరణ్మయి యొక్క సోదరుడు) మరియు శ్రీమతి చావ కిరణ్మయి (డైరెక్టర్) పేరున కలిగినది. ఎస్ఆర్ఓ హుజూర్‌నగర్ వద్ద నమోదు అయిన **డాక్యుమెంట్ నెం. 557/1979** ద్వారా కవర్ చేయబడినది. **సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: డి.నెం. 18-151/2, తూర్పు: రోడ్డు, పడమర: బుచ్చి రాములు ఆస్తి & డి.నెం. 18-177.** గమనిక: డీడ్ 577/1979 ప్రకారం మొత్తం భూమి విస్తీర్ణం 315.00 చ.గ.లు. ప్రస్తుతం రోడ్డు విస్తరణ పోగా 185.50 చ.గ.లు లేదా 129.50 చ.మీ.ల విస్తీర్ణం అందుబాటులో కలదు.

రిజర్వు ధర : రూ. 25,00,000/- **ధరావత్తు: రూ. 2,50,000/-**

రుణముల వివరములు: బ్యాంక్‌కు తెలియలేదు. వివాదముల వివరములు: బ్యాంక్‌కు తెలియలేదు.

ఇతర నియమ నిబంధనలు: ఎ. సదరు ఆస్తిని ఏవైన రుణములతో కలుపుకొని **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో", "ఏదైతే ఎలా ఉందో" మరియు "అది అలానే"** ప్రాతిపదికన అమ్మబడును. బ్యాంకుకు తెలిసినంత వరకు ఎటువంటి రుణభారములు లేవు. అయినప్పటికీ ఏవైన రుణముల కొరకు క్రింద తెలిపిన పాయింట్ (ఇ)లో రెఫర్ చేసిన ధరావత్తు సొమ్ము (ఇఎండి) డిపాజిట్ పూర్వమే క్రింద సంతకముదారును సంప్రదించవచ్చును. **బి.** సదరు ఆస్తిని రిజర్వు ధరకు తగ్గకుండా అమ్మబడును. **సి.** సదరు ఆస్తిని తేది: 10.07.2026న ఉ. 11.30 గం॥ల నుండి సా. 04.30 గం॥ల మధ్య తనిఖీ చేసుకోవచ్చును. **డి.** ఔత్సాహిక బిడ్డర్లు వెబ్‌సైట్ https://baanknet.com/ ను సందర్శించి మరియు మీరంత మీరే ఇ-వేలం ప్లాట్ ఫారంలో నమోదు కావలెను మరియు తదుపరి వ్యాలిడ్ కెవైసి పత్రములు అనగా పాన్ కార్డ్ & ఎఎంపి, ఆధార్ మరియు ఆధార్‌తో అనుసంధానమైన ఇటీవలి మొబైల్ నెం. మరియు డిజి లాకర్‌తో కూడా తప్పనిసరిగా నమోదై ఉండవలెను. పైన తెలిపిన ఇ-వేలం ప్లాట్ ఫారం Baanknet.com పోర్టల్ (మెస్సర్స్ పిఎస్‌బి అల్లయన్స్ ప్రైవేట్ లిమిటెడ్) నుండి బిడ్డింగ్ కొరకు మీరు Baanknet యొక్క హెల్ప్‌డెస్క్ సపోర్ట్ (సంప్రదించు వివరములు: 7046612345/ 6354910172/ 8291220220/9892219848/ 8160205051. ఇమెయిల్: support.BAANKNET@psballiance.com ను సంప్రదించవచ్చును. **ఇ.** ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్ము (ఇఎండిలు) మెస్సర్స్ పిఎస్‌బి అల్లయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా డిపాజిట్ చేయవలెను లేదా చలాన్ జనరేట్ చేయుట ద్వారా సదరు చలాన్‌లో తెలిపిన ఖాతా వివరములకు RTGS/NEFT ద్వారా తేది: 14.07.2026న సా. 5.00 గం॥లలోగా డిపాజిట్ చేయవలెను. **ఎఫ్.** సదరు వేలము పైన తెలిపిన రిజర్వు ధర వద్ద ప్రారంభమగును. బిడ్డర్లు వారి ఆఫర్లను **రూ. 1,00,000/-** ద్వారా/పెంపుదలతో క్రింద తెలిపిన "ఇంక్రిమెంట్ కాంబో" (కనీసం 1 ఎంపిక చేసుకోవలెను) వారి ఆఫర్లను పెంచుకోవచ్చును. అత్యధిక బిడ్డు దాఖలు చేసిన బిడ్డరు (రిజర్వు ధరకు మించి) ను ఆన్‌లైన్ వేలము ముగిసిన తరువాత విజేత బిడ్డరుగా ప్రకటించబడును. ఒక వేళ ప్రత్యేక ఆస్తిపై ఒకే ఒక బిడ్డరు ధరావత్తుతో దాఖలు చేసినచో సదరు బిడ్డర్‌ను రిజర్వు ధరకు మించి ఒకే పెంపుదలతో విజేత హెచ్-1 బిడ్డరుగా ప్రకటించబడును. అత్యధిక బిడ్డు దాఖలు చేసిన బిడ్డరును ఇ-వేలం ప్రాసెస్ ముగిసిన తరువాత విజేత బిడ్డరుగా ప్రకటించి అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆమోదమునకు లోబడి సమాచారము తెలియజేయబడును. **జి.** పెంపుదల మొత్తము/ధరను **రూ. 1,00,000/-** (పెంపుదల ధర)ను పొడిగించినచో అట్టి సమయమును ఆఖరి నిమిషములలో అందుకున్న వ్యాలిడ్ బిడ్డుతో 5.00 (నిమిషాలు) పొడిగించబడును. **హెచ్.** సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఖరారుకు లోబడి విజేత బిడ్డరు పేరున అమ్మకము ఖరారు చేయబడును. **ఐ.** విజేత బిడ్డరు అమ్మకము ధరలో 25%ను (అంతకుముందే చెల్లించిన ఇఎండితో కలుపుకొని) అదే రోజు వెంటనే లేదా మరుసటి పనిదినమునకు మించకుండా డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకము ధరలో బ్యాలెన్స్ 75% మొత్తమును సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా అమ్మకపు ఖరారు తేదీ నుండి 15 రోజులలోగా డిపాజిట్ చేయవలెను. ఒక వేళ విజేత బిడ్డరు పైన తెలిపిన గడువులోగా అమ్మకము ధర చెల్లించుటలో విఫలమైనచో అధీకృత అధికారి ద్వారా ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అంతకముందు చెల్లించనవన్నియు జప్తు చేసుకోబడును మరియు ఆస్తిని తిరిగి అమ్మబడును. **జె.** అమ్మకము ధరలో పైన తెలిపిన బ్యాలెన్స్‌ను (ఇఎండి మొత్తము కాకుండా) విజేత బిడ్డరు కెనరా బ్యాంక్, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్ IFSC Code: CNRB0007619 యొక్క ఖాతా నెం. 209272434కు RTGS/NEFT ద్వారా డిపాజిట్ చేయవలెను. **కె.** అన్ని ఛార్జీలు అనగా కన్వెయన్స్, స్టాంప్ డ్యూటీ మరియు జిఎస్‌టితో పాటు రిజిస్ట్రేషన్ మరియు స్థానిక బకాయిలు అనగా నీటి బకాయిలు, పారిశుద్ధ్య బకాయిలు, విద్యుత్ బకాయిలు & ఆస్తి పన్ను బకాయిలను విజేత బిడ్డరు మాత్రమే భరించవలెను. సొసైటీ యొక్క నిర్వహణ బకాయిలు మరియు ఇతర వర్తించు ఇతర చట్టబద్ధ బకాయిలను కూడా విజేత బిడ్డరు మాత్రమే భరించవలెను. **ఎల్.** పైన తెలిపిన అమ్మకపు ప్రొసీడ్స్‌లో రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు మాత్రమే) మించినచో అమ్మకము మొత్తములో 1% టిడిఎస్ చెల్లించవలెను. దానిని విజేత కొనుగోలుదారు విడిగా చెల్లించవలెను. వర్తించు జిఎస్‌టిని ప్రభుత్వ మార్గదర్శకముల ప్రకారం విజేత కొనుగోలుదారే భరించవలెను. **ఎం.** అధీకృత అధికారికి తెలిసిన సమాచారము మేరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్‌కు ప్రభావితమగు ఆస్తులపై ఎటువంటి రుణభారములు లేవు. అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు బిడ్డు దాఖలుకు పూర్వమే ఆస్తి ప్రభావితమగు క్లెయిములు/హక్కులు & బకాయిలు మరియు వేలముకు సంబంధించి ఆస్తుల టైటిల్, రుణములకు సంబంధించి వారంతవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. ఈ ఇ-వేలం ప్రకటనపై బ్యాంకు వారు ఎటువంటి కట్టుబాటులను అనుసరించరు మరియు ఎటువంటి వినతులకు తావులేదు. బ్యాంకుకు తెలిసిన లేక తెలియని ప్రస్తుత మరియు భవిష్యత్తు రుణములతో సదరు ఆస్తులు అమ్మబడును. ఆస్తికి సంబంధించి ఏవైన థర్డ్ పార్టీ క్లెయిములు/ హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు. **ఎన్.** బిడ్డు దాఖలుకు పూర్వమే ఆస్తుల స్పష్టతకు సంబంధించి వారంతట వారే తృప్తి చెంది మరియు ఆస్తులను భౌతికముగా తనిఖీ చేసుకొనుటలో బిడ్డర్లదే బాధ్యత. బిడ్డు దాఖలు చేసిన తరువాత బ్యాంకు వారు ఎటువంటి క్లెయిములను అనుమతించరు. **ఓ.** ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా వేలం యొక్క నియమ నిబంధనలు సవరించుటలో లేదా వేలం రద్దు/వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. **పి. తదుపరి వివరములకు శ్రీమతి పి.హేమమాలిని, చీఫ్ మేనేజర్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్, ఫోన్ నెం. 9014706002 కు ఏదైన పని దినమున కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును. సర్వీస్ ప్రొవైడర్ బ్యాంక్‌నెట్ (మెస్సర్స్ పిఎస్‌బి అల్లయన్స్ ప్రైవేట్ లిమిటెడ్) (ఫోన్ నెం. 7046612345/6354910172/ 8291220220/9892219848/ 8160205051. ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com./ support.ebkray@procure247.com)కు సంప్రదించవచ్చును.**

ప్రత్యేక సూచన/హెచ్చరిక: బిడ్డర్లు వారి సొంత శ్రేయస్సు దృష్ట్యా ఆఖరి నిమిషములు/సెకండ్లలో బిడ్డింగ్ నివారించవలెను. అటువంటి సందర్భములలో బిడ్డరు పాత్రపైన లేదా విక్రయదారు పాత్రపైన ఏవేని పొరపాట్లు/వైఫల్యముల కొరకు (ఇంటర్‌నెట్ వైఫల్యత, విద్యుత్ అంతరాయములు వగైరా) కొరకు కెనరా బ్యాంక్ కాని లేదా సర్వీసు ప్రొవైడర్ కాని ఎటువంటి బాధ్యత వహించదు. అటువంటి అత్యవసర పరిస్థితి నివారించుటకు వీలుగా బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు వంటి అవసరమైన సదుపాయములు/ప్రత్యామ్నాయములు చేసుకొనవలసిందని మరియు తద్వారా సదరు విపత్కర పరిస్థితిని దాటుటకు వీలుగా మరియు వేలము నందు వారు విజయవంతముగా పాల్గొనుటకు వీలుగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొనవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది.

తేది: 20-06-2026, ప్రదేశం: సికింద్రాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్